క్లుప్తంగా

నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, వరద ముంపునకు గురై దెబ్బతిన్న ఇళ్లకు పరిహారం ఇచ్చి ప్రజల్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో ఆదివారం జరిగిన పార్టీ జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సీజన్ ప్రారంభంలో వర్షాభావంతో వేసిన విత్తనాలు మొలవకపోవడంతో 2, 3 సార్లు విత్తనాలు వేయాల్సి వచ్చిందన్నారు. మూడో సారి వేసిన విత్తనాలు అతివృష్టి, వరదతో దెబ్బతిన్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నగరంలో మున్నేరు ముంపుతో ప్రాణ నష్టం జరగకపోయినా, వందల సంఖ్యలో ఇళ్లు నీట మునిగి మధ్య తరగతి, పేదలు అపారంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిహారం కోసం ఆందోళనలు నిర్వహించాలన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, సరళ, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు, చింతలచెర్వు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

నేలకొండపల్లి: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు ఉధృతం చేయాలని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు పోలంపల్లి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో చెల్లుబాటు కావాలని డిమాండ్ చేశారు. ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు పీ.వీ.నాగిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతికి నివాళి..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని గాంధీనగర్ హైస్కూల్‌లో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు, టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ బి.రాజేష్‌కుమార్(53) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా పలువురు నివాళులర్పించారు. డీఈఓ సోమశేఖర శర్మ, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.నాగిరెడ్డి, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మనోహర్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్, నాయకులు ఏవీ నాగేశ్వరరావు, నాగిరెడ్డి, నర్సింహరావు, హెచ్‌ఎంలు కనపర్తి వెంకటేశ్వర్లు, రుక్మాంధరరావు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, తదితరులు నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం సహకారనగర్: తల్లాడ జెడ్పీహెచ్‌ఎస్ 1973–74 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నేడు (సోమవారం) నగరంలోని గ్రాండ్ గాయత్రి హోటల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన సంఘం ప్రతినిధులు అనుమోలు విద్యాసాగర్, కె.భాస్కర్‌రావు, నంబూరు సత్యనారాయణ, పునాటి పిచ్చయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పాత్రికేయ సంపాదకులు రామచంద్రమూర్తి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబి
వినోద	హిడింబ, బ్రో
సాయిరాం	బ్రో
ఆదిత్య	బ్రో
శ్రీనివాస	సామజవరగమన, బ్రో.
	స్లమ్ డాగ్ హస్‌బెండ్ (తెలుగు

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	146	బచ్చలికూర	2
వంకాయ	46		10
బెండకాయ	56	పాలకూర	3
పచ్చిమిర్చి	90		20
కాకర	80	చుక్కకూర	3
బీర	56		20
దొండ	20	తోటకూర	2
పొట్లకాయ	66		10
చిక్కుడు	56	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	24	మెంతికూర	2
క్యాలీఫ్లవర్	50		10
ఆలుగడ్డ	30	కొత్తిమీర	1
చామగడ్డ	46		20
క్యారెట్	56	పుదీన	1
క్యాప్సికం	90		20
దోసకాయ	50	-ఖమ్మం వ్యవసాయం	

మొక్కల లెక్క పక్కా..!

ఇళ్లకు చేరుతున్న హరితహారం మొక్కలు..

- ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పన పంపిణీ
- పూలు, పండ్ల మొక్కలకు అధిక ప్రాధాన్యం
- ఈ ఏడు 2 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం



చిమ్మపుడిలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేపడుతున్న వైస్ ఎంపీపీ గుత్తా రవి, సర్పంచ్ గొర్రె క్రిష్ణవేణి



మొక్కలు నాటుతున్న దృశ్యం

రఘునాథపాలెం: ప్రతీ ఇంట్లో పచ్చదనం ఉంటే ఆ ఇంట్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందని, ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా కనీసం ఒక మొక్కనాటి పెంచాలని పదే పదే అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రచారం, ప్రజల్లో అవగాహనతో గ్రామాల్లో సైతం హరితహారానికి అత్యధిక ప్రాధాన్యత చోటు చేసుకుంది. ప్రభుత్వం చేపట్టిన తొమ్మిదో విడత హరితహారంలో భాగంగా ప్రతీ పంచాయతీలో ఉపాధిహామీ పథకం నర్సరీ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున మొక్కలు పెంచారు. రఘునాథపాలెం మండలంలోని 40 పంచాయతీల్లో సుమారు 7 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ప్రతీ ఇంటి ఆవరణం బట్టి ఇంటికి 3 నుంచి 6 మొక్కలు పంపిణీ లక్ష్యంగా మండలంలో మూడు రోజులుగా ఇంటింటికి మొక్కలు పంపిణీ కొనసాగుతోంది. మండలంలో 40 గ్రామ పంచాయతీల్లో 15వేల79 గృహాలు ఉన్నాయి. ఆ గృహాలకు గాను సుమారు 90 వేల మొక్కలను పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఆరు మొక్కల్లో ఆయా ప్రాంతాల్లోని నర్సరీల్లో అందుబాటులో ఉన్న మొక్కల్లో పండ్లు, పూల మొక్కలతో పాటు ఉండే విధంగా పంపిణీ చేపడుతున్నారు. బొప్పాయి, నిమ్మ, మామిడి తదితర పండ్ల మొక్కలతోపాటు, పూలమొక్కలు పంపిణీ చేపట్టారు. ఇప్పటికే మండలంలో 20 వేల మొక్కలను ఇంటింటికి అందించే కార్యక్రమంలో పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

అధికారులు, పాలకవర్గం పర్యవేక్షణలో..

ఆయా పంచాయతీల్లో సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గం, గ్రామ కార్యదర్శి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు పర్యవేక్షణలో పంపిణీ సాగిస్తున్నారు. పంపిణీ చేసే ప్రతీ మొక్కకు కచ్చితంగా లెక్క ఉండే విధంగా పంపిణీ రికార్డులు రాస్తూ తీసుకున్న ఇంటి యజమానులకు సైతం నాటి సంరక్షణ బాధ్యతగా చూపాలని చెప్పి అందిస్తున్నారు. పంచాయతీల్లో ట్రాక్టర్లుతో గ్రామాల్లో, వీధుల్లో తిప్పుతూ పంపిణీ సాగిస్తున్నారు. ఇప్పటికే గడిచిన ఎనిమిది విడుతల్లోని హరితహారం ద్వారా రోడ్లకు ఇరువైపుల, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణాల్లో మొక్కలు నాటించారు. వాటిలో సగం మేరా సంరక్షణలో ఉన్నాయి. చనిపోయిన వాటి స్థానంలో మళ్లీ ఆయా గ్రాప్‌ల్లో మొక్కలు నాటించాలని లక్ష్యంతో ఆ ప్రక్రియను ఆరంభించారు.

అవగాహన కల్పిస్తున్నాం..



ఇంటింటికి 3 నుండి 6 మొక్కలు పంపిణీ చేపట్టాం. 15 వేల పైగా నివాసాల్లో ఈమొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాం. ఆయాప్రాంతాల్లోని అందుబాటులో ఉన్న పండ్ల, పూల మొక్కలను పంపిణీ చేపట్టాం. ఇంటింటికి అందించే మొక్కల్లో మొత్తం 90 వేల మొక్కలు వరకు ఉంటాయి. తీసుకున్న మొక్కలను కచ్చితంగా నాటి సంరక్షించాలని అవగాహన కల్పిస్తున్నాం.

– రామకృష్ణ, రఘునాథపాలెం ఎంపీడీఓ

2 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం



మండలంలోని 40 పంచాయతీల్లో హరితహారంలో 7లక్షల మొక్కలు ఆయా నర్సరీల్లో సిద్ధంగా ఉన్నాయి. ఈఏడాది 2 లక్షల మొక్కలను నాటించడం లక్ష్యంగా తీసుకున్నాం. పంచాయతీల్లో ఇంటింటికి పంపిణీ కార్యాక్రమం ప్రారంభించారు. ప్రస్తుతం మొక్కలు నాటడానికి వాతావరణం మంచి అనుకూలంగా ఉంది.

– పద్మయ్యనాయుడు, ఉపాధి హామీ ఏపీఓ

పంచిన మొక్కలు చెట్లుగా..



గతంలో తమ పంచాయతీలో పంపిణీ చేసిన మొక్కలు ద్వారా ప్రతీ ఇంట్లో పెరిగిన మొక్కలు కనపడుతున్నాయి. పండ్లు, పూల మొక్కలు పంపిణీ చేయడంతో ఉత్సాహంగా తీసుకుంటున్నారు. పంచాయతీలో ఇంటింటికి మొక్కలు పంపిణీ ప్రారంభించాం. ఇంకో రెండు మూడు రోజులు అయితే పంపిణీ పూర్తి అవుతుంది.

– మెంటం రామారావు, సర్పంచ్, చింతగుర్తి

అల్లర్లను కట్టడి చేయాలని ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: మణిపూర్ అల్లర్లను కట్టడి చేయాలని డిమాండ్ చేస్తూ భరోసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉర్దూఘర్ షాదీఖానా నుంచి ర్యాలీగా వెళ్లి జెడ్పీ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిటీ గ్రంథాలయ చైర్మన్ ఎండి.అశ్రఫ్ మాట్లాడుతూ... క్రిస్టియన్, ఆదివాసీలపై జరుగుతున్న దాడిని ముక్తకంఠంతో ఖండించాలన్నారు. అమానవీయ ఘటన జరిగి ప్రపంచం ముందు భారత దేశం తలదించుకునే విధంగా దేశ ప్రగతిని బీజేపీ దిగజార్చుతుందని మండి పడ్డారు. రానున్న కాలంలో బీజేపీ అధికారంలోకి వస్తే మణిపూర్ లాంటి దాడులు దేశవ్యాప్తంగా కొనసాగుతాయన్నారు. బీజేపీకి ఎన్నికల్లో బుద్ధిచెప్పి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత దేశప్రజలపై ఉందన్నారు. మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు, టీపీసీసీ సభ్యులు ఎండీ.జావిద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంజిం, సక్రు, వాస్లిన్,రబ్బానీ, జయరాజ్, ఫ్రాన్సిస్, మార్టిన్, నాగేశ్వరరావు, కరుణకర్‌రెడ్డి, రవికుమార్, అబ్బాస్ బేగ్, గౌస్, ఖాసీం, అసద్, వసీం, ముజహిద్, అహ్మద్, ఆజం, ఆసిఫ్, ఖాదర్‌బాబా, మైమూద్, కరుణాకర్‌రెడ్డి, రవికుమార్, ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి పరామర్శ..



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి: పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యుదాఘాతంతో మృతిచెందిన కోక్యాతండాకు చెందిన హలావత్ దుర్గా నాగేందర్ మృతదేహాన్ని ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సాయం అందించారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, టీపీసీసీ అధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు కూడా నాగేందర్‌కు నివాళులర్పించి రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి నాగేందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

తీజ్ సంబురాలు



తీజ్ సంబురాల్లో దయాకర్‌రెడ్డి

రఘునాథపాలెం: మండల పరిధిలోని వి.వెంకటాయపాలెంలో ఆదివారం లంబాడీల తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన యువతలు విత్తనాలతో మొలకెత్తిన మొక్కల బుట్టలను ఒక దగ్గిర చేర్చి ఆటా పాటల సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి బి.కిషోర్, కిలారు రమణ, మూడు శంకర్, పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ఖమ్మంగాంధీచౌక్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో రోగులకు, రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ గట్టమనేని బాబూరావు జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, హనుమంతరావు, జనార్దన్ రావు, రాఘవ రెడ్డి, జిల్లా కేబినేట్ జాయింట్ సెక్రటరీ పాయల నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, సోమశేఖర్, అబ్దుల్ అలీమ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఖమ్మంరూరల్: మండలంలోని జలగంగనర్‌కు చెందిన పెండ్ర సతీష్ వరదల్లో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆదివారం సతీష్ కుటుంబాన్ని పరామర్శించారు. రూ.25వేలు ఆర్థిక సాయం అందించారు. ఉపేందర్, సురేష్, వెంకన్న, సాయి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో నాయకుల సందర్శన

ఖమ్మంఅర్బన్: నగరంలోని మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆదివారం టీడీపీ నాయకులు పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కనీసం తాగు నీరు, ఆహారం లేదని పలువురు మహిళలు కంటతడి పెట్టారన్నారు. వాతావరణశాఖ హెచ్చరిస్తున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రతీ కుటుంబానికి అత్యవసర నిమిత్తం రూ.10 వేలు, దెబ్బతిన్న ఇళ్లకు రూ. 2లక్షలు ఇచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ తెలుగుదేశం పార్లమెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, ఉపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి చుండూరు రాజరాజేశ్వరి, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, పాలడుగు క్రిష్ణప్రసాద్, బోడేపూడి రవి, నున్నానవీన్, బైరు అప్పారావు, కూచిపూడి చౌదరి, రావెళ్ల అనంతరామయ్య, చావా నరేంద్ర, చల్లగుండ్ల రమేష్ పాల్గొన్నారు.

వనజీవి రామయ్యకు తుమ్మల పరామర్శ



పరామర్శిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంరూరల్: పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కుమారుడు దరిపల్లి సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మండలంలోని రెడ్డిపల్లిలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం రామయ్యను పరామర్శించారు. తుమ్మల వెంట నాయకులు సాధు రమేష్‌రెడ్డి, మద్ది మాల్లారెడ్డి, బండి జగదీష్, తేజావత్ పంతులునాయక్, సుబ్బారావు, భాస్కర్, పోలూరి రమేష్, నాగేశ్వరరావు, నెల్లూరి వినోద్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక చేయూత



చెక్కులతో విద్యార్థులు, కమిటీ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య అన్నసత్రం ట్రస్ట్ నిర్వహిస్తున్న శ్రీ వాసవీ విద్యా పథకంలో భాగంగా ఆదివారం 130 మంది ఆర్యవైశ్య పేద విద్యార్థులకు రూ.11.50 లక్షలను సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఖమ్మం నగరంలోని వాసవీ గార్డెన్స్‌లో ఆర్యవైశ్య పేద విద్యార్థులకు విద్యా పథకం కింద చెక్కులను అందజేశారు. ట్రస్టు అధ్యక్షుడు చెరుకూరి కృష్ణమూర్తి, కార్యదర్శి చిన్ని కృష్ణారావు, కోశాధికారి కురివెళ్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కడవెండి శ్రీనివాస్‌రావు, పసుమర్తి సాంబశివరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బిజ్జాల ఈశ్వరరావు, సహాయ కార్యదర్శి గోళ్ల మురళీకృష్ణ, సభ్యులు సీతారాంబాబు, మేళ్లచెరువు హనుమంతరావు, రమేష్, రంగారావు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



రమేష్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న దామోదర్‌రెడ్డి

కామేపల్లి(కారేపల్లి): కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాతలింగాల గ్రామంలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సమక్షంలో ఇల్లెందు నియోజక వర్గ సోషల్ మీడియా యాక్టివేటర్ గుండ్ల రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత కరెంట్‌పై కాంగ్రెస్ పార్టీది, వైఎస్సార్‌ది చెరగని ముద్ర అని అన్నారు. నీళ్ల నిధులు నియామకాలు నినాదంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, పాలేరు నియోజక వర్గ నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి, నాయకులు రామచంద్రా నాయక్, దేవల రామకృష్ణ, మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, గోపిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, నాగమణి, వెంకటరెడ్డి, గుజ్జర్లపూడి రాంబాబు, మాలోతు బావ్‌సింగ్, నల్లమోతు వెంకట నర్సయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ హింసకు కేంద్రానిదే బాధ్యత



మాట్లాడుతున్న బండారు రవికుమార్

ఖమ్మంమయూరిసెంటర్: మణిపూర్‌లోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం హింసను ప్రేరేపిస్తోందని సీపీఎం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన స్థానిక సుందరయ్య భవన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ ఆదివారం ముగిసింది. దీనిలో భాగంగా రవికుమార్ మాట్లాడుతూ... ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని, మణిపూర్‌లో హింస దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందన్నారు. అక్కడ శాంతి నెలకొందని కేంద్ర ప్రభుత్వం చెబుతుండటాన్ని తప్పుబట్టారు. ఇప్పటివరకు మణిపూర్‌లో పర్యటించేందుకు కూడా ప్రధాని మోదీ ప్రయత్నించలేదని, దాదాపు మూడు నెలలుగా మణిపూర్ ప్రజలు తమ ఇళ్లకు దూరంగా ఉన్నారన్నారు. హింసలో చాలా మంది ప్రజలు తమ ఇళ్లు, వస్తువులను కోల్పోయారని, వారికి ఏమీ మిగలలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి, పొన్నం వెంకటేశ్వర్లు, బుగ్గవీటి సరళ, భూక్యా వీరభద్రం, బండి రమేష్, వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు కేరాఫ్‌గా గురుకులాలు



సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

రఘునాథపాలెం: గురుకులంలో విద్యార్థులకు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, గురుకులాలు సమస్యల కేరాఫ్‌గా మారాయని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని బీసీ బాలుర గురుకులంలో ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులు పలిగిన గచ్చుపై నిద్రించడంతో పాటు, తరగతులు కూడా ఉపయోగిస్తున్నారన్నారు. మెనూ ఏంటో కూడా తెలియని పరిస్థితిలో ప్రిన్సిపాల్ ఉన్నారన్నారు. గురుకులంలో కనీసం సౌకర్యాలు లేవని విద్యార్థులకు చికెన్, మటన్, మెనూ కూడా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. తక్షణం సమస్యలను పరిష్కరించడంతోపాటు, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాలు దీపికా, నాయకులు వినయ్, పార్థసారథి, భాను, విష్ణు, శ్రీకాంత్, భరత్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంత ప్రజలకు సరుకుల పంపిణీ



ఖమ్మంమయూరిసెంటర్: బాధితులకు బియ్యం, సరుకులు అందజేస్తున్న నాయకులు



ఖమ్మంరూరల్: వరద బాధితులకు సరుకులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ఉమా, నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 30వ డివిజన్ పెద్దమ్మతల్లి గుడి వెనక లైన్ ముంపు ప్రాంత ప్రజలకు పొంగులేటి శ్రీనన్న తరఫున నిత్యావసర సరుకులను ఆయన క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ప్రతిభ, అర్వపల్లి శివకుమార్, కొప్పెర ఉపేందర్, చల్ల శ్రీను, ధరవత్ శివ, శ్రీను, వాసంశెట్టి భరత్, సాదే శంకర్, కమలం వేణు తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని 46వ డివిజన్‌లో మున్నేరు వరద బాధిత కుటుంబాలకు ఆదివారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సహకారంతో డివిజన్‌లోని బాధితులకు బియ్యం, ఇతర నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, డివిజన్ నాయకులు పాల్గొన్నారు. 47వ డివిజన్‌లో కార్పొరేటర్ మాటేటి అరుణ ఆధ్వర్యంలో ముంపు బాధితులకు అన్నదానం చేశారు.

ఖమ్మంరూరల్: మున్నేటి వరద బాధితులకు ప్రభుత్వం నుండి వచ్చిన నిత్యావసరాలను ఆదివారం ఎంపీపీ బెల్లం ఉమా, తహసీల్దార్ టి.సుమా పంపిణీ చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున బాధితులను ఆదుకునేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

తిరుమలాయపాలెం: మండలంలోని తిరుమలాయపాలెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన నేలమర్రి లాలయ్య కుటుంబానికి ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి శ్రీను, నాయకులు వెంకటేష్, తురక వెంకన్న, దుర్గ, ముత్తయ్య, వెంకన్న, రాములు, రాము, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

‘మా గోడును వినిపించండి సారూ..’



రఘునాథపాలెం: బోనాలతో ప్రదర్శనగా వెళ్తున్న పంచాయతీ కార్మికులు



నేలకొండపల్లి: ఎంపీ రవిచంద్రకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

నేలకొండపల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న తమను పట్టించుకునే వారు లేరని, తమ గోడును సీఎం కేసీఆర్‌కు వివరించాలని కార్మికులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా నాయకులు వంగూరి నాగరాజు మాట్లాడారు... 25 రోజుల నుంచి సమ్మె చేస్తున్న పాలకులు పట్టించుకోవటం లేదని, పంచాయతీలో వెట్టి చాకిరి చేస్తున్న తమ పట్ల ప్రభుత్వం తీరు బాగాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రహిముతుల్లా, బొడ్డు ఆంజనేయులు, బుచ్చిరాములు, వెంకటేశ్వర్లు, పొట్టపింజర బాబు, వాచేపల్లి అనిత, మస్తాన్, షేక్ సైదులు, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, పుల్లయ్య పాల్గొన్నారు.

బోనమెత్తి నిరసన..

రఘునాథపాలెం: పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెలో భాగంగా మండలంలో కార్మికులు బోనమెత్తి రోడ్డుపై ప్రదర్శనగా మండల కార్యాలయాల సమీపంలోని నాగమ్మ దేవాలయం వద్ద ప్రదర్శనగా వెళ్లి పూజలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ – ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిట్టల మల్లయ్యలు మాట్లాడుతూ... కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండివైఖరి విడనాడాలని పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమించే దానికోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామదాసు, నారాయణ, మంగీలాల్, రాజగోపాల్, సుక్కయ్య, లింగయ్య, మధు, నెహ్రూ, వీరయ్య, ఉపేందర్, కోటేశ్వరరావు, సైదులు, నాగరాజు, రంజాన్, కిషన్, ధర్మేందర్, రేణుక, విజయలక్ష్మి, కళావతి, నాగమణి, పర్వీనా, లలితమ్మ, మహిబూబీ, కౌసల్యా, తదితరులు పాల్గొన్నారు.